ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.02.01.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు మొదటి దశకు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు సుమారు 4 వేల కోట్ల రూపాయలరుణం అందించేందుకు సమ్మతించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసన సభలో తెలిపారు.

2. యూరియా పంపిణీపై రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల గురించి శాసన సభ్యులకు సమగ్ర సమాచారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందని మంత్రి డి.శ్రీధర్ బాబు చెప్పారు.

3. కృష్ణా జలాల వినియోగం , నదీ జలాల పంపకాల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు.

4. హైదరాబాద్ ను అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన బృహత్ నగరంగా తీర్చిదిద్దుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

**మూసీ - సిఎం**

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా రెండేళ్లలోపే గోదావరి నీళ్లను గండిపేటకు చేర్చనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన మొదటిదశ సమగ్ర ప్రాజెక్టు నివేదిక సంక్రాంతి నాటికి సిద్ధమవుతుందని , ప్రాజెక్టు వ్యయంపై స్పష్టత వస్తుందని శాసనసభకు వివరించారు. ఈ రోజు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి కలుగజేసుకొని , సమాధానమిచ్చారు.

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు మొదటి దశకు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు 4 వేల కోట్ల రూపాయల రుణం అందించేందుకు సమ్మతించిందని పేర్కొన్నారు.

**(సౌండ్ బైట్ - సిఎమ్ 1)**

ఐదేళ్ల పాటు సేవలందించేందుకు మూడు అంతర్జాతీయ కంపెనీల కన్సార్షియమ్ తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును ఐదు దశలుగా చేపట్టేందుకు అధ్యయనం చేస్తున్నారని చెప్పారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై వచ్చే బడ్జెట్ సెషన్ సమయానికి శాసనసభ్యులకు మరింత స్పష్టత ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ విషయమై శాసనసభ్యులు తగిన సూచనలు , సలహాలు ప్రభుత్వానికి ఇవ్వాలని కూడా ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

**(సౌండ్ బైట్ - సిఎం 2)**

ఈ పథకంలో భాగంగా పాతనగరం సమీపంలోని మీరాలం ట్యాంక్ పై 450 కోట్ల రూపాయలతో చేపట్టిన వంతెన నిర్మాణ పనులు రెండేళ్లలో పూర్తవుతాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కిలో మీటర్ల ఎలివేటెడ్ కారిడార్ ను నిర్మించనున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేపడతామని స్పష్టం చేశారు.

**(ఎమ్.ఎస్.ఎల్)**

**శ్రీధర్ బాబు**

హైదరాబాద్ నగరాన్ని కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని శాసనసభ వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ... మూసీ నది సరిహద్దులను గుర్తించే పనులు పురోగతిలో వున్నాయని , అయిదు జోన్లుగా ఈ ప్రాజెక్టును చేపట్టే బృహత్ ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు.

**(సౌండ్ బైట్ - శ్రీదర్ బాబు)**

---ఎమ్.ఎస్.ఎల్

**యూరియా**

యూరియా పంపిణీపై రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల గురించి శాసన సభ్యులకు అన్ని వివరాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందని శాసనసభ వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్‌బాబు చెప్పారు. ఈ విషయమై ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన ప్రతిపక్ష సభ్యులకు సూచించారు. ఈ అంశాన్ని సరైన పద్ధతిలో లేవనెత్తాల్సిందిగా ఆయన ప్రతిపక్షాలను కోరారు. అంతకుముందు బి.ఆర్.ఎస్ సభ్యులు యూరియా సరఫరా గురించి ఆందోళన వ్యక్తం చేస్తూ, నినాదాలు చేస్తూ, శాసనసభకు హాజరయ్యారు. ఈ విషయమై వెంటనే సభలో చర్చ చేపట్టాలని బి.ఆర్.ఎస్ డిమాండ్ చేసింది. అయితే మరో రూపంలో ఈ అంశాన్ని లేవనెత్తాలని సూచించి శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాల సమయాన్ని చేపట్టారు. ఇదే అంశంపై బి.ఆర్.ఎస్. ఇచ్చిన వాయిదా తీర్మానం నోటీసును చర్చకు చేపట్టేందుకు ఆ తరువాత తిరస్కరించారు.

---ఎమ్.ఎస్.ఎల్

నదీ జలాలు-బండి సంజయ్

కృష్ణా జలాల వినియోగం , నదీ జలాల పంపకాల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు . ఈ విషయమై ఇరు పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన శాసన సభని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం దురదృష్టకర మని పేర్కొన్నారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసింది మొదట కాంగ్రెస్ పార్టీసేని ఆరోపించారు.

(డెస్క్)

**పొన్నం - హైదరాబాద్**

హైదరాబాద్ ను అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన బృహత్ నగరంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంటుందని జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇందుకు మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ ఉదయం మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి చిక్కడపల్లి – దోమలగూడ మధ్య 6 కోట్ల రూపాయలతో నిర్మించిన లింక్ బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ... పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వసతులను సమగ్ర ప్రణాళికలతో మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు.

**(HYD -PTC)**

**నుమాయిష్**

హైదరాబాద్ ను కాలుష్య రహిత , అత్యంత సురక్షితమైన ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన- నుమాయిష్ ను నిన్న రాత్రి మంత్రులు పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబులతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు.

**(పీటీసీ, హైదరాబాద్)**

**ఆపరేషన్ స్మైల్ - సిరిసిల్ల**

బాల కార్మిక రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని , ఇందుకోసం ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం తెలిపారు. ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే , వెంటనే 1098 నంబర్ కు సమాచారం అందించాలని సిరిసిల్ల పట్టణంలో ఈ రోజు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సూచించారు.

(**బైట్ సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం** )

**(పీటీసీ, సిరిసిల్ల)**

**యూరియా-జనగామ**

యూరియా కొనుగోళ్లలో నిర్ణీత ధరకు మంచి రైతుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జనగామ జిల్లా వ్యవసాయ అధికారిని అంబికా సోనీ హెచ్చరించారు.

**(పిటిసి జనగామ జిల్లా)**

**జనగామ జిల్లా**

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 5వ తేదీలోపు మున్సిపల్ కార్యాలయంలో రాతపూర్వకంగా తెలపాలని కమిషనర్ రాధాకృష్ణ తెలిపారు. కాగా , జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ఈ నెల 31 వరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు రూపొందించినట్లు జనగామ జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

**(పీటీసీ, జనగామ)**

**ఖమ్మం జిల్లా -టెట్ పరీక్షలు**

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో రేపటి నుంచి ఈ నెల 20 వరకు నిర్వహించే టీజీ టెట్ పరీక్ష కేంద్రాల వద్ద ఆంక్షలు అమలులో ఉంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండవద్దని, సభలు, ధర్నాలు నిషేధమని పేర్కొన్నారు.

**(పీటీసీ, ఖమ్మం)**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా-కుష్టు వ్యాధి గుర్తింపు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కుష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే లో ఇంటిని పరిశీలించి 17 వందల 8 మంది అనుమానితులను గుర్తించినట్లు డిఎంహెచ్ఓ డాక్టర్ తూకారాం రాథోడ్ తెలిపారు. ప్రాథమిక దశలో వ్యాధిని గుర్తించి మందులు వాడితే పూర్తిగా నివారించవచ్చని సూచించారు.

**(పీటీసీ కొత్తగూడెం)**

**రాజన్న సిరిసిల్ల- ఓటర్ల జాబితా**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల జాబితాను అధికారులు వెల్లడించారు. సిరిసిల్లలో 39 వార్డుల్లో 81 వేల 959 మంది ఓటర్లు, వేములవాడలో 28 వార్డుల్లో 53,620 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. జాబితాలో తప్పులు ఉంటే తగిన ఆధారాలతో మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**(పీటీసీ, రాజన్న సిరిసిల్ల జిల్లా)**

**ఆసిఫాబాద్-ఓటరు** జాబితా

అసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ , కాగజ్నగర్ మున్సిపాలిటీలలో కమిషనర్లు గజానంద్ , రాజేందర్ ముసాయిదా ఓటర్ జాబితాను విడుదల చేశారు. ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉన్నట్లయితే లిఖితపూర్వకంగా మున్సిపల్ ఆఫీస్ నందు సమర్పించాలని తెలియజేశారు.

**(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)**

**ఆసిఫాబాద్ -ఎల్లో అలర్ట్**

ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్(యు) మండలంలో నిన్న రాత్రి 12.9 డిగ్రీలు రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. జిల్లా వ్యాప్తంగా 15 మండలాలో 13 మండలాల్లో 15 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రత నమోదవడంతో వాతావరణ కేంద్రం పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

**(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)**

**జనగామ-టాస్స్ జెండర్లు**

జనగామ జిల్లాలోని అర్హులైన ట్రాన్స్ జెండర్లకు ఆర్థిక పునరావాస పథకం కింద ఒక్కొక్కరికి 75 వేల రూపాయల చొప్పున వంద శాతం సబ్సిడీతో మంజూరు చేయనున్నట్లు సంక్షేమ అధికారి కే. కోదండరాములు తెలిపారు. అర్హులు ఈ నెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**(పీటీజీ, జనగామ)**

**కొత్తగూడెం-ప్రమాదం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , బూర్గంపాడు మండలం మొండికుంట సమీపంలో ఓ ప్రైవేట్ కళాశాలకు చెందిన బస్సు బోల్తా పడింది. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. గాయపడినవారిని భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**(PTC-B. KGM )**

**ఆసిఫాబాద్-చైనా మాంజా**

ఆసిఫాబాద్ జిల్లాలో నిషేధిత చైనా మాంజా (నైలాన్ మాంజా) విక్రయాలు , వినియోగాన్ని అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. చైనా మాంజా తయారీ, నిల్వ, విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ నితికా పంత్ హెచ్చరించారు. ప్రజలు ఎవరైనా సమాచారం తెలిస్తే డయల్ 100కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

**(పీటీసీ, ఆసిఫాబాద్)**